క్లుప్తంగా

ప్రతీ ఇంటినుంచి 'మేరి మిట్టి-మేరా దేశ్'



మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

కేశంపేట: అమరులను స్మరించుకుంటూ ఢిల్లీలో అమృత వాటిక నిర్మించేందుకు బీజేపీ 'నా భూమి నా దేశం' భాగంగా మండల కేంద్రంలో బుధవారం ఇంటింటికి వెళ్లి పిడికెడు మట్టి సేకరించారు. అక్టోబర్‌లో అమృత వాటిక నిర్మాణం ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మిథున్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రొల్లు రాఘురాంగౌడ్, అంజయ్య, మల్లేష్, లింగయ్య, ఉదయ్‌గౌడ్, మణికంఠ, శివాజీ, నరేందర్‌రెడ్డి, ఐలయ్య, మహేశ్, వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువతతోనే మార్పు సాధ్యం

జిల్లా కోకన్వీనర్ నరేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న మహేశ్

కేశంపేట: యువతతోనే రాజకీయాల్లో మార్పు తేవచ్చని బీజేపీ సంస్కృతికశాఖ జిల్లా కోకన్వీనర్ నరేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్‌పై పోటీ చేసేందుకు గజ్వేల్‌తో పాటు జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని యువ మోర్చా నాయకుడు కుమ్మరి మహేశ్ బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. తనకు అవకాశం కల్పిస్తే రానున్న ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా పనిచేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజుచారి



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న నాయకులు

కొత్తూరు: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజుచారి అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజుచారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్‌లో చదువుకున్న వారికే ప్రాధాన్యం ఉంటుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌అప్ప, మోహన్‌నాయక్, శేఖర్‌గౌడ్, గణేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం అధ్యక్షుడిగా పాండురంగారెడ్డి



మాట్లాడుతున్న వెంకట్‌రాంరెడ్డి

శంకర్‌పల్లి: యువజన సంఘాల బలోపేతానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని శంకర్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి అరుణోదయ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన జూలకంటి పాండురంగారెడ్డి సంఘం సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ శంకర్‌పల్లి అరుణోదయ యువజన సంఘం పెద్ద సంఘమని, రాజకీయ పార్టీలకు అతీతంగా నడిపించాలన్నారు. సంఘంలో అన్ని వర్గాల యువకులు, పెద్దలు సభ్యత్వం పొందాలని ఆయన సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు పాండురంగారెడ్డి మాట్లాడుతూ అరుణోదయ యువజన సంఘం అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందజేస్తానన్నారు.

11న మండల సర్వసభ్య సమావేశం

మొయినాబాద్‌రూరల్: ఈ నెల 11న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సంధ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశాన్ని మండల పరిషత్ అధ్యక్షురాలు నక్షత్రం జీవంతు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు మొయినాబాద్ మండల పరిషత్ సమావేశం మందిరంలో అధికారులతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



చేవెళ్లలో కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు



కొందుర్గులో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు



మొయినాబాద్‌రూరల్: అమ్డాపూర్‌లో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

మొయినాబాద్‌రూరల్: శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా బుధవారం అమ్డాపూర్, అజీజ్‌నగర్, హిమాయత్ నగర్, ఎన్కెపల్లి, కనకమామిడి, తోల్‌కట్ట, హిమాయత్‌నగర్, చిన్నమంగళారం ఆయా పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వైభవంగా నిర్వహించారు. పిల్లలు కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణలో అలరించారు.

షాబాద్‌లో..

షాబాద్: శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించిన్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శ్రీలతరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో బజరంగ్ దళ్ విభాగ్ కో–కన్వీనర్ గూడెం రమేశ్, విశ్వహిందూ పరిషత్ స్థాపన దివస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషాధారణలో ఆకట్టుకున్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు భోజిరెడ్డి, రంగనాథ్, ఆర్ఎస్ఎస్ భౌదిక్ ప్రముక్ ప్రవీణ్, వినయ్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, చేవెళ్ల మండల ప్రముక్ ధనుష్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



షాబాద్‌లో చిన్నారులతో విశ్వహిందూ పరిషత్ నాయకులు

మెరుగైన చికిత్స అందించాలి



చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శిస్తున్న సీపీఐ నాయకులు

కొందుర్గు: కొందుర్గు స్కాన్ ఐన్ పరిశ్రమలో లావా లీకేజి ఘటనలో గాయపడిన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కార్మికులను బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం అన్నారు. ముందస్తుగా లీకేజీలను గమనిస్తే ఇలా జరిగేది కాదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొచ్చి వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా శ్రమదోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వారికి కనీస వేతనం, ఎనిమిది గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు నర్సింలు పాల్గొన్నారు.

సమాజంలో గురువుల పాత్ర విలువైనది



షాద్‌నగర్‌రూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు



షాబాద్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హోఫ్ పొండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్: సమాజంలో గురువుల పాత్ర విలువైనదని లయన్ సాయిక్రిష్ణ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ స్టార్స్ అధ్యక్షుడు డాక్టర్ నాగవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి లయన్ సాయిక్రిష్ణ హాజరై ఉత్తమ ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గీతారాణి, నర్సింహ్మా, కుర్మారావు, రాంచంద్రయ్య, పుష్పలత, స్వప్న, గుండునారాయణను పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

కేశంపేటలో..

కేశంపేట: జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కారించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

కొందుర్గులో..

కొందుర్గు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పెద్దఎల్కిచర్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సత్యంను సన్మానించారు. జీహెచ్ఎం రవీందర్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ బాల్‌రాజ్, పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని హోఫ్ పొండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



కేశంపేట: ప్రధానోపాధ్యాయుడు రసూల్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు



కొందుర్గు: పెద్దఎల్కిచర్లలో సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

చేవెళ్ల: రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ శైలజ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డిలు అన్నారు. చేవెళ్లలో బుధవారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర కీలకమని గుర్తు చేసుకున్నారు. అలాంటి వారు మహనీయుల జాబితాలో ఉంటారని చెప్పారు. రాష్ట్ర సాధనకు ఆయన ఒక దిక్సూచి అని కొనియాడారు. విశ్వబ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఆయనకు విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి, ఎంపీటీసీ రాములు, టేకుపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమత, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, వి. శ్రీనివాస్‌చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంబులింగచారి, ఉపాధ్యక్షులు ఆనంద్, విశ్వరూపచారి, ఆలయ కమిటీ అధ్యక్షుడు లింగాచారి పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

షాద్‌నగర్: షాద్‌నగర్ నియోజకవర్గంలోని తండాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.10.25కోట్లు మంజూరు చేసింది. దర్గా రోడ్డు నుంచి కోల్‌బాయితండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.60కోట్లు, వెలిజర్ల నుంచి జీడిగడ్డ తండా వరకు రూ.1.20కోట్లు, చింతగట్టు తండా నుంచి పోల్కానిగుట్ట వరకు రూ.1.20కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి బలిజరాల తండా వరకు రూ.65లక్షలు, పీఆర్ రోడ్డు నుంచి నాను తండా వయా బాల్యా తండా వరకు రూ.2కోట్లు, జెడ్పీ రోడ్డు నుంచి పిట్టల గడ్డ తండా వరకు రూ.70లక్షలు, పీఆర్ రోడ్డు నుంచి ధర్మా తండా వరకు రూ. 30లక్షలు, పీఆర్ రోడ్డు నుంచి చీలంబాయి తండా వరకు రూ.1.50 కోట్లు, ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి పెద్దకుంట తండా వరకు రూ.40లక్షలు, జాకారం జెడ్పీ రోడ్డు నుంచి వేపకుచ్చ తండా వరకు రూ. 70లక్షలతో బీటీ రోడ్లు వేయనున్నారు. వీటి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చేవెళ్ల టికెట్ కేటాయించండి

మొయినాబాద్: చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్నానని, తనకే కేటాయించాలని పీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్ కోరారు. బుధవారం మొయినాబాద్‌లోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నానన్నారు. 2009 ఎస్సీ సెల్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత చైతన్య బస్సు యాత్ర చేపట్టానన్నారు. పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ 450 కిలో మీటర్లు పాదయాత్ర చేపట్టి అనేక గ్రామాల్లో సర్పంచ్‌ల సమస్యలపై పోరాటం చేశానన్నారు. చేవెళ్ల నియోజవకర్గంతో తనకు పదేళ్లకు పైగా అనుబంధం ఉందన్నారు. ప్రస్తుతం చేవెళ్ల టికెట్‌కోసం చాలా మంది దరఖాస్తు చేసుకున్నారని కానీ అధిష్ఠానం తనను గుర్తించి టికెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నేడు మంత్రుల పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

చేవెళ్ల: మండలంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు సబితారెడ్డి, మహేందర్‌రెడ్డిలు పాల్గొంటారని మండల అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు పలుగుట్ట గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తారన్నారు. 11:45కు చేవెళ్ల మండలకేంద్రంలో రోడ్డు పనులకు శంకుస్థాపన, 12:15కు ఆలూరు నుంచి చేవెళ్లకు ఉన్న లింకురోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితారెడ్డి, తదితరులు పాల్గొంటారని చెప్పారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులను మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, జెడ్పీచైర్‌పర్సన్లు పాల్గొని ప్రారంభించనున్ననట్లు ఎంపీపీ నక్షత్రంజీవంతు తెలిపారు. నాగిరెడ్డిగూడ నుంచి బాకారం రూ. 3కోట్లు, అమ్డాపూర్ నుంచి శ్రీరామ్‌నగర్ రూ. 3.5కోట్లు, ముర్తుజా గూడ నుంచి అమ్డాపూర్‌రోడ్డు రూ. 77 లక్షలు, ముర్తుజాగూడ గ్రామం నుంచి మొయినాబాద్ వరకు రూ.1.45 కోట్లతో సీఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ నిధులు మొయినాబాద్ చౌరస్తా నుంచి చందానగర్ చౌరస్తా వరకు రూ.2.80 కోట్లు, మెయింటెనెన్స్ రూరల్ రోడ్డు నిధులతో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, భూగర్భ వనరుల, సమాచార శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనితరెడ్డిలు ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

శంకర్‌పల్లి: మండల పరిధిలో ఇల్లుకూలిన బాధితులకు చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బుల్కాపురంలోని లక్ష్మిప్రభాకర్‌కు చెందిన ఇంటి గోడలు మంగళవారం తెల్లవారు జామున కూలాయి. ఇంట్లో ఉన్న లక్ష్మికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆమెను శంకర్‌పల్లిలోని ప్రైయివేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి బుల్కాపురంలోని వారి ఇంటిని పరిశీలించారు. చికిత్స పొందుతున్న లక్ష్మికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్‌లు జూలకంటి లక్ష్మమ్మ, గోపాల్, టీపీఓ భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.



కూలిన ఇల్లును పరిశీలిస్తున్న విజయలక్ష్మి

పండుగల సాయన్న పోరాటం మరువలేనిది

విగ్రహం ఏర్పాటునకు భూమి పూజ

చేవెళ్ల: భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి పండుగల సాయన్న అని, అతని పోరాటం మరువలేనిదని చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శైలజ, కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు వసంతంలు పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మండల ముదిరాజ్‌ల సంఘం ఆధ్వర్యంలో పండుగల సాయన్న విగ్రహ ఏర్పాటునకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ పండుగల సాయన్నలాంటి పోరాట యోధుల ఫలితంగానే నేడు బతుకుతున్నామని గుర్తు చేసుకున్నారు. దొరలు, రజకార్లు, భూస్వాముల పెత్తందారి విధానాలు సామాన్య ప్రజలు బతుకలేని స్థితిలో ఉండేదన్నారు. సాయన్నలాంటి మహనీయుల చరిత్ర ప్రజలందరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె. రామస్వామి, ఆగిరెడ్డి, సమత, మంజుల, టేకుపల్లి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఊరడి నర్సింలు, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, గణేశ్, వెంకటేశ్‌బాబు, గోపాల్, వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాంప్రసాద్, శివరాజ్, యూత్ అధ్యక్షుడు తెలుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నవీన్, క్రిష్ణమోహన్, వెంకటేశ్, యాదగిరి, వెంకటేశ్, ప్రధాన కార్యదర్శులుగా అనిల్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

సాయన్న విగ్రహ ఏర్పాటునకు విరాళాల సేకరణ

మండలంలో ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో పండుగల సాయన్న విగ్రహ ఏర్పాటుకు దాతలు భారీగా విరాళాలు అందజేశారు. బుధవారం చేవెళ్ల మండలంలోని రావుపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు నర్సింహులు, ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్‌లు సంఘం ఆధ్వర్యంలో రూ.లక్ష 11వేలు, చేవెళ్లకు చెందిన మల్గారి రమణారెడ్డి బ్రదర్స్ రూ. ఒక లక్ష, చేవెళ్ల సర్పంచ్ శైలజఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డిలు రూ. ఒక లక్ష ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఊరడి నర్సింలు, సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు అందరికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కుమార్, దుర్గేశ్, బలు, శివ, శ్రీశైలం, హన్మంత్, పాల్గొన్నారు.



సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజలో పలు పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు

గ్రామ పంచాయతీ చేయాలని తీర్మానం

చేవెళ్ల: ధర్మసాగర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా చేయాలని గ్రామ సభలో తీర్మానం చేశారు. బుధవారం గొల్లపల్లి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి అనుబంధ గ్రామమైన ధర్మసాగర్‌ను గ్రామ పంచాయతీగా చేసేందుకు అంగీకారం తెలుపుతున్నట్లుగా తీర్మానం చేశారు. అన్ని అర్హతలు ఉన్న ధర్మసాగర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా మార్చాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎమ్మెల్యే, ఎంపీలు స్పందించి సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ పద్మామ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు